# చదువు

గ్రామ, వార్డు సచివాలయ పరీక్షల ప్రత్యేకం





10

ఈనాడు | విజయవాడ

బుధవారం ఆగస్టు 28, 2019 ■ e-mail: edc@eenadu.in




# అధ్యయనంలో నదులు.. నేలలు.. కొండలు.. కోనలు

గ్రామ, వార్డు సచివాలయ పరీక్షల సిలబస్‌లో భౌతిక భూగోళ శాస్త్రం అని ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రధానంగా భారత ఉపఖండానికి సంబంధించిన భౌగోళికాంశాలపై అభ్యర్థులు అవగాహన పెంచుకోవాలి. ప్రాంతాల ఉనికి, నేలలు, శీతోష్ణస్థితి, నదులు తదితర వివరాలను తెలుసుకోవాలి. మైదానాలు, పీఠభూములు, పర్వతాలు మొదలైన వాటి గురించి అధ్యయనం చేయాలి. పోటీ పరీక్షల్లో తప్పకుండా వీటి నుంచి ప్రశ్నలు వస్తుంటాయి.

- భారతదేశానికి ఉత్తరాన జమ్ము కశ్మీర్‌లోని కిలిక్‌ధావన్ పాస్, దక్షిణాన ఇందిరాపాయింట్, పశ్చిమాన గుజరాత్‌లోని రాణ్‌ఆఫ్ కచ్, తూర్పున అరుణాచల్ ప్రదేశ్‌లోని దీపూ కనుమలు సరిహద్దులుగా ఉన్నాయి.
- ఆంధ్రప్రదేశ్‌కు ఉత్తరాన ఒడిశా, చత్తీస్‌గఢ్, తెలంగాణ; పశ్చిమాన కర్ణాటక, దక్షిణాన తమిళనాడు, తూర్పున బంగాళాఖాతం సరిహద్దులుగా ఉన్నాయి.

## నోటీస్ బోర్డు

### ప్రభుత్వ ఉద్యోగాలు

#### ఐఐటీ ధన్‌బాద్

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఎస్‌ఎం) ధన్‌బాద్... నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**పోస్టులు–ఖాళీలు:** డిప్యూటీ రిజిస్ట్రార్-03, అసిస్టెంట్ రిజిస్ట్రార్-08, జూనియర్ అసిస్టెంట్-74, జూనియర్ టెక్నీషియన్-106.
**మొత్తం ఖాళీలు:** 191 **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో డిప్లొమా, బీఎస్సీ, బ్యాచిలర్స్ డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీ, అనుభవం.
**ఎంపిక:** రాతపరీక్ష, కంప్యూటర్ ప్రొఫిషియన్సీ టెస్ట్ ఆధారంగా.
**ఆన్‌లైన్ దరఖాస్తు:** సెప్టెంబరు 2 నుంచి నవంబరు 4 వరకు.
**హార్డు కాపీలను పంపడానికి చివరితేది:** నవంబరు 11
**వెబ్‌సైట్:** www.iitism.ac.in

#### కేంద్రీయ హిందీ సంస్థాన్

ఆగ్రాలోని కేంద్రీయ హిందీ సంస్థాన్... అడ్మినిస్ట్రేటివ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**పోస్టులు–ఖాళీలు:** అకడమిక్ అసిస్టెంట్-01, జూనియర్ స్టెనోగ్రాఫర్-01, ఆడిటర్-01, ప్రూఫ్ రీడర్-01, లైబ్రరీ క్లర్క్-03, లోయర్ డివిజన్ క్లర్క్-15, డ్రైవర్-05, మల్టీ టాస్కింగ్ స్టాఫ్ (ఎంటీఎస్)-22, ఎంటీఎస్ (సఫాయివాలా)-05.
**మొత్తం ఖాళీలు:** 54 **అర్హత:** పదోతరగతి, ఐటీఐ, ఇంటర్, బీకాం, లైబ్రరీ సైన్సులో సర్టిఫికెట్, మాస్టర్స్ డిగ్రీ (హిందీ/ లింగ్విస్టిక్స్), టైపింగ్/ స్టెనోగ్రఫీ నైపుణ్యాలు, హిందీ/ ఇంగ్లిష్ పరిజ్ఞానం, అనుభవం. **ఎంపిక:** రాతపరీక్ష, స్కిల్ టెస్ట్ ఆధారంగా.
**దరఖాస్తు:** ఆఫ్‌లైన్. **చివరితేది:** అక్టోబరు 11
**వెబ్‌సైట్:** http://khsindia.org/

#### ఎస్‌బీఐలో మెడికల్ ఆఫీసర్లు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ)... మెడికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **పోస్టు:** బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ **ఖాళీలు:** 56
**అర్హత:** ఎంబీబీఎస్‌తోపాటు ఐదేళ్ల అనుభవం లేదా మెడికల్ పీజీతోపాటు మూడేళ్ల అనుభవం. **వయసు:** 35 సంవత్సరాలు మించకూడదు. **ఎంపిక:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా.
**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేది:** సెప్టెంబరు 19 www.sbi.co.in

#### రూరల్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం

హైదరాబాద్‌లోని మహాత్మా గాంధీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రూరల్ ఎడ్యుకేషన్... 2019-20 సంవత్సరానికిగానూ ఉన్నత విద్య విభాగంలో ఇంటర్న్‌షిప్ ఖాళీలకు దరఖాస్తులు కోరుతోంది.
● మేనేజ్‌మెంట్ ట్రైనీ (ఇంటర్న్) **గరిష్ఠ కాలవ్యవధి:** 6 నెలలు **ఖాళీలు:** 30 **ప్రతిఫలం:** నెలకు రూ.25,000 **అర్హత:** ఎంఈడీ/ ఎంటెక్/ ఎంబీఏ ఉత్తీర్ణత, కమ్యూనికేషన్ స్కిల్స్. **దరఖాస్తు:** ఈమెయిల్ **చివరితేది:** సెప్టెంబరు 1
**ఈమెయిల్:** internsmg19@gmail.com www.mgncre.org

### స్కాలర్‌షిప్స్

#### విదేశీ విద్య ఉపకారవేతనాలు

తెలంగాణ మైనారిటీల సంక్షేమ శాఖ... విదేశీ విద్యనభ్యసించే రాష్ట్ర మైనారిటీ విద్యార్థులకు ఉపకారవేతనాలు అందిస్తోంది. 2019 (స్ప్రింగ్ సీజన్) ప్రకటన జారీ చేసింది.
**అర్హత:** విదేశీ వర్సిటీల్లో పీజీ/ డాక్టోరల్ కోర్సుల్లో జనవరి 2019-జులై 2019 మధ్య ప్రవేశం పొంది ఉండాలి. **ఎంపిక:** స్టేట్ లెవెల్ స్క్రీనింగ్ కమిటీ ద్వారా. **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేది:** సెప్టెంబరు 27 **వెబ్‌సైట్:** https://telanganaepass.cgg.gov.in/

### కోరుకుంటే... కోర్సుకో దేశం!

పరిశోధనలు, ఉద్యోగ అవకాశాలు తదితర అంశాల ఆధారంగా కొన్ని దేశాలు కొన్ని రకాల కోర్సులకు పేరు పొందాయి. ఆ విశేషాల కోసం క్లిక్ చేయండి.. https://t.ly/ZGK28

### నెలనెలా రూ. నాలుగు వేలు

ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఓఎన్‌జీసీ అందిస్తున్న స్కాలర్‌షిప్ ప్రకటన వివరాల కోసం క్లిక్ చేయండి.. https://t.ly/z6Mkp

## ప్రతిభ పేజీల్లో

గ్రామ, వార్డు సచివాలయ పరీక్షార్థుల కోసం
- కేటగిరీ-1 పోస్టుల మోడల్ పేపర్ - కీ
- రీజనింగ్

భారతదేశం 8°4' నుంచి 37°6' ఉత్తర అక్షాంశాల మధ్య, 68°7' నుంచి 97°25' తూర్పు రేఖాంశాల మధ్య విస్తరించి ఉంది.

ఆంధ్రప్రదేశ్ 12°41' నుంచి 22° ఉత్తర అక్షాంశాల మధ్య, 77° నుంచి 84°40' తూర్పు రేఖాంశాల మధ్య విస్తరించి ఉంది.

**విస్తీర్ణం:** భారతదేశం 3.28 మి.చ.కి.మీ. విస్తీర్ణంతో ప్రపంచ ఖండాల భూభాగ వైశాల్యంలో 2.42%, ఆంధ్రప్రదేశ్ 1,62,760 చ.కి.మీ. విస్తీర్ణంతో మొత్తం దేశ భూభాగంలో 4.96% భూభాగాన్ని ఆక్రమించింది.

### సరిహద్దులు

◆ **ఒడిశా** - శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, తూర్పు గోదావరి ◆ **చత్తీస్‌గఢ్** - తూర్పు గోదావరి ◆ **తెలంగాణ** - తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, కర్నూలు, ప్రకాశం ◆ **కర్ణాటక** - కర్నూలు, అనంతపురం, చిత్తూరు ◆ **తమిళనాడు** - చిత్తూరు, నెల్లూరు.

కడప జిల్లా మినహా ఆంధ్రప్రదేశ్‌లో అన్ని జిల్లాలకు ఇతర రాష్ట్రాలతో సరిహద్దులు ఉన్నాయి.

**నైసర్గిక స్వరూపం :** భారతదేశాన్ని హిమాలయ పర్వతాలు, గంగా - సింధు మైదానం, ద్వీపకల్ప పీఠభూమి, తీరమైదానాలు, ఎడారిప్రాంతంగా విభజించవచ్చు.

### గంగా - సింధు మైదానం

ఉత్తరాన హిమాలయాలకు, దక్షిణాన ద్వీపకల్ప పీఠభూమికి మధ్య సుమారు 7 లక్షల చ.కి.మీ. విస్తీర్ణంలో గంగా - సింధు మైదానం ఏర్పడింది. ఈ మైదానంలో ప్రధానంగా నాలుగు ఉపరితల వ్యత్యాసాలు ఉన్నాయి.

◆ **బాబర్:** శివాలిక్ కొండల పాదాల వెంబడి ఉన్న గులకరాళ్లతో కూడిన సచ్ఛిద్ర మండలం ◆ **టెరాయి:** బాబర్‌కు దక్షిణంగా ఉన్న చిత్తడి ప్రాంతం ◆ **భంగర్:** టెరాయికి దక్షిణంగా ప్రాచీనకాలంలో ఏర్పడిన ఒండలి మైదానం ◆ **ఖాదర్:** నవీనకాలంలో ఏర్పడిన ఒండలి మైదానం

### ద్వీపకల్ప పీఠభూమి

ఇది భారతదేశంలో అత్యంత ప్రాచీన శిలలతో ఏర్పడిన ప్రాంతం. దీని విస్తీర్ణం సుమారు 16 లక్షల చ.కి.మీ. ద్వీపకల్ప పీఠభూమిని మాల్వా పీఠభూమి, దక్కన్ పీఠభూమిగా విభజించవచ్చు. మాల్వా పీఠభూమి నర్మదా నదికి ఉత్తరాన ఉంది. దక్కన్ పీఠభూమిలో భాగమైన ఛోటానాగపూర్ పీఠభూమి దామోదర నదీ పరివాహక ప్రాంతంలో ఉండి అనేక ఖనిజాలు, బొగ్గు నిల్వలకు ప్రసిద్ధి చెందింది. అందుకే ఛోటానాగపూర్ పీఠభూమిని రూర్ ఆఫ్ ఇండియా అంటారు. లావా పటలాలు నిక్షేపితమవడం వల్ల దక్కన్ పీఠభూమి ఏర్పడింది. ఇది క్రమ రహిత త్రిభుజాకారంలో ఉంటుంది.

### తీరమైదానాలు

భారతదేశం సుమారు 15,200 కి.మీ. పొడవైన తీర రేఖను కలిగి ఉంది. భారత తీర మైదానాన్ని పశ్చిమ తీరమైదానం, తూర్పు తీరమైదానంగా విభజించవచ్చు. పశ్చిమ తీరమైదానంలో గుజరాత్, మహారాష్ట్ర, గోవా, కర్ణాటక, కేరళ; తూర్పుతీర మైదానంలో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమ్ బంగ రాష్ట్రాలు ఉన్నాయి. తమిళనాడుకు మూడు సముద్రాల కలయిక గల తీరరేఖ ఉంది. అత్యంత పొడవైన తీర రేఖ గల రాష్ట్రం గుజరాత్. వీటిని వివిధ ప్రాంతాల్లో వేర్వేరు పేర్లతో పిలుస్తున్నారు.

◆ **గుజరాత్** – కథియావాడ్ తీరం ◆ **మహారాష్ట్ర, గోవా** – కొంకణ్ తీరం ◆ **కర్ణాటక** – కెనరా తీరం ◆ **కేరళ** – మలబార్ తీరం ◆ **తమిళనాడు** – కోరమండల్ తీరం ◆ **ఆంధ్రప్రదేశ్** – సర్కార్ తీరం ◆ **ఒడిశా** – ఉత్కళ్ తీరం ◆ **పశ్చిమ్ బంగ** – వంగ తీరం




### దీవులు

భారతదేశంలో మొత్తం 247 దీవులు ఉన్నాయి. వీటిలో 204 బంగాళాఖాతంలో; 43 అరేబియా సముద్రంలో, మన్నార్ సింధు శాఖ ప్రాంతంలో ఉన్నాయి. అండమాన్ నికోబార్ దీవులు బంగాళాఖాతంలో ఉన్నాయి. ఈ దీవుల్లోని అగ్ని పర్వతాలు నార్కొండం, బారెన్. అండమాన్, నికోబార్ దీవులను 10° ఛానల్ వేరుచేస్తుంది. లక్ష దీవులు అరేబియా సముద్రంలో ఉన్నాయి. ఇవి ప్రవాళభిత్తికలతో ఏర్పడిన పగడపు దీవులు. భారత్‌లోని ఏకైక నదీ ఆధార దీవి మజులీ దీవి. ఇది బ్రహ్మపుత్ర నది వల్ల ఏర్పడింది.

### ఎడారి

భారతదేశంలో పెద్ద ఎడారి థార్. ఇది సుమారు 2 లక్షల చ.కి.మీ. ప్రాంతంలో విస్తరించి ఉంది.

### హిమాలయాలు



ఇవి 2400 కి.మీ. పొడవున వాయవ్యం నుంచి ఆగ్నేయం దిశగా విస్తరించి ఉన్నాయి. సుమారు 5 లక్షల చ.కి.మీ. మేర ఉన్నాయి. హిమాలయాల్లో రెండో ఎత్తయిన శిఖరం కాంచనగంగ. ఇది సిక్కిం రాష్ట్రంలో ఉంది. ఈ పర్వతాల సగటు ఎత్తు 4500 మీటర్లు.

**హిమాలయాల వర్గీకరణ :** 1) హిమాద్రి లేదా అత్యున్నత హిమాయాలు 2) హిమాచల్ లేదా మధ్య హిమాలయాలు 3) శివాలిక్/బాహ్య హిమాలయాలు. హిమాద్రి సగటు ఎత్తు 6,100 మీటర్లు. హిమాచల్ పర్వతాల్లో పొడవైన పిర్‌పంజల్ పర్వత శ్రేణి ఉంది. హిమాద్రి, పిర్‌పంజల్ పర్వత శ్రేణికి మధ్య కశ్మీర్ లోయ ఉంది. శివాలిక్ కొండల సగటు ఎత్తు 600 నుంచి 1500 మీటర్లు. ఈ కొండలను వివిధ ప్రాంతాల్లో వేర్వేరు పేర్లతో పిలుస్తారు. జమ్మూలో జమ్మూ కొండలు, ఉత్తరాఖండ్‌లో దుద్వా కొండలు, సిక్కింలో చురియా కొండలు, అరుణాచల్‌ప్రదేశ్‌లో మిష్మి కొండలని అంటారు. హిమాచల్, శివాలిక్ కొండల మధ్య ఉన్న దైర్ఘ్య కొండలను డూన్‌లు అంటారు.

### ఆంధ్రప్రదేశ్ నైసర్గిక స్వరూపం

ఆంధ్రప్రదేశ్ నైసర్గిక స్వరూపాన్ని ప్రధానంగా తీరమైదానం, తూర్పు కనుమలు, పశ్చిమ పీఠభూమిగా విభజించారు.

**తీరమైదానం:** ఆంధ్రప్రదేశ్ తీరమైదానం ఉత్తరాన శ్రీకాకుళంలోని వంశధార నది నుంచి దక్షిణాన నెల్లూరులోని పులికాట్ సరస్సు వరకు సుమారు 974 కి.మీ. పొడవున విస్తరించి ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో పొడవైన తీరరేఖ కలిగిన జిల్లా శ్రీకాకుళం (200 కి.మీ.), అతి తక్కువ తీరరేఖ కలిగిన జిల్లా పశ్చిమ గోదావరి (20 కి.మీ.). రాష్ట్రంలో ఉన్న మంచినీటి సరస్సు కొల్లేరు. ఇది 250 చ.కి.మీ. విస్తీర్ణాన్ని కలిగి పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల మధ్య విస్తరించి ఉంది. నెల్లూరు, తమిళనాడు రాష్ట్రం మధ్య పులికాట్ సరస్సు ఉంది. ఇది ఉప్పునీటి సరస్సు, దీని విస్తీర్ణం 460 చ.కి.మీ.

### తూర్పు కనుమలు

ఇవి తీరమైదానానికి, పడమటి పీఠభూమికి మధ్య విస్తరించి ఉన్నాయి. చార్నొక్సైట్, ఖొండలైట్ శిలలతో ఏర్పడ్డాయి. కృష్ణా, గోదావరి నదులతో ఖండించబడి ఉన్నాయి. ఉత్తరాన ఉన్న తూర్పు కనుమలను తూర్పు శ్రేణులు అంటారు. వీటి సగటు ఎత్తు 1200 మీటర్లు. దక్షిణాన ఉన్న తూర్పు కనుమలను కడప శ్రేణులు అంటారు. ఈ కనుమలను వివిధ జిల్లాల్లో వేర్వేరు పేర్లతో పిలుస్తారు. ఇవి అవిచ్ఛిన్నం కావు. తూర్పు కనుమల్లో ఎత్తయిన శిఖరం జిందగడ (1690 మీ.).

### పశ్చిమ పీఠభూమి

ఇది దక్కన్ పీఠభూమిలో భాగం. ఆంధ్రప్రదేశ్‌లో ప్రధానంగా అనంతపురం, కర్నూలు జిల్లాలు పశ్చిమ పీఠభూమి ప్రాంతంలో ఉన్నాయి. చిత్తూరు, అనంతపురం జిల్లాలోని కొంత భూభాగం మైసూరు పీఠభూమిలో ఉంది. పశ్చిమ పీఠభూమి ప్రధానంగా ధార్వర్, కడప శిలలు, కర్నూలు శిలలు, రాజమండ్రి శిలలతో ఏర్పడింది. ధార్వర్ శిలలు ఖనిజాలకు ప్రసిద్ధి చెందినవి. ఈ ప్రాంతంలో బంగారం (చిత్తూరు), అభ్రకం (నెల్లూరు) లభిస్తాయి. ఈ శిలల అవక్షేపాలే కడప శిలలు. ఈ శిలల్లో పలక రాయి, ఆస్‌బెస్టాస్ (రాతినార), మైకా, సున్నపురాయి లాంటివి లభిస్తాయి. కర్నూలు శిలల్లో లోహ ఖనిజాలు లభించవు. ఎక్కువగా సున్నపురాయి లభిస్తుంది. సముద్రం ఉప్పొంగి ఇసుక, సున్నపురాయి, మట్టి అవక్షేపంగా మారడంతో రాజమండ్రి శిలలు ఏర్పడ్డాయి. ఈ శిలల్లో పెట్రోలియం, సహజవాయువు లభిస్తాయి.

### ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన పర్వతాలు

ఆంధ్రప్రదేశ్‌లో తూర్పు తీరమైదానానికి, పడమటి పీఠభూమికి మధ్య తూర్పు కనుమలు ఉన్నాయి. వీటిని స్థానికంగా అనేక పేర్లతో పిలుస్తారు.

◆ **శ్రీకాకుళం** – మహేంద్రగిరులు ◆ **విశాఖపట్నం** – యారాడ కొండలు, అనంతగిరి కొండలు, డాల్ఫిన్‌నోస్ కొండలు, బాలకొండలు, సింహాచలం కొండలు ◆ **ఉభయ గోదావరి జిల్లాలు** – పాపికొండలు, ధూమ కొండలు ◆ **కృష్ణా జిల్లా** – మొగల్రాజపురం కొండలు, కొండపల్లి కొండలు ◆ **గుంటూరు** – బెల్లంపల్లి కొండలు, నాగార్జున కొండలు, వినుకొండ, కోటప్ప కొండ, కొండవీడు కొండలు ◆ **ప్రకాశం** – మార్కాపురం, చీమకుర్తి కొండలు ◆ **నెల్లూరు** – వెలికొండలు, పాలకొండలు, ఎర్రమల కొండలు ◆ **కర్నూలు** – నల్లమల కొండలు ◆ **కడప** – పాలకొండలు, వెలికొండలు ◆ **చిత్తూరు** – శేషాచలం కొండలు, హార్సిలీ హిల్స్ ◆ **అనంతపురం** – పెనుగొండ, మడకశిర కొండలు

### పర్వతాలు

**పశ్చిమ కనుమలు:** ఇవి మహారాష్ట్ర నుంచి తమిళనాడు వరకు పశ్చిమ తీరానికి సమాంతరంగా సుమారు 1600 కి.మీ. పొడవున విస్తరించి ఉన్నాయి. పశ్చిమ కనుమల్లో ఎత్తయిన శిఖరం అనైముడి (2695 మీ.). ఇది ద్వీపకల్ప పీఠభూమిలోనే ఎత్తయినది. భారతదేశంలో ఎత్తయిన జోగ్/ జొర్సొప్పా జలపాతం (275 మీ.) పశ్చిమ కనుమల్లోని శరావతి నదిపై ఉంది.

**తూర్పు కనుమలు:** ఇవి బంగాళాఖాతానికి సమాంతరంగా ఉత్తరాన ఒడిశా నుంచి దక్షిణాన తమిళనాడు వరకు విస్తరించి ఉన్నాయి. ఈ కనుమల్లో ఎత్తయిన శిఖరం జిందగడ (1690 మీ.). తూర్పు, పశ్చిమ కనుమలు దక్షిణాన నీలగిరి పర్వతాల్లో కలుస్తాయి. ఈ పర్వతాల్లో ఎత్తయిన శిఖరం దొడబెట్ట (2637 మీ.), ప్రముఖ వేసవి విడిది కేంద్రం ఊటీ. ఆరావళి పర్వతాలు ద్వీపకల్ప పీఠభూమికి వాయవ్య సరిహద్దుగా ఉన్నాయి. ఇవి అతి పురాతన ముడత పర్వతాలు. ఈ పర్వతాల్లో ఎత్తయిన శిఖరం మౌంట్ అబూ. ఇక్కడ జైనులకు సంబంధించిన దిల్వారా దేవాలయం ఉంది. సాత్పురా పర్వతాలు భారతదేశాన్ని ఉత్తర - దక్షిణాలుగా విభజిస్తున్నాయి. మాల్వా పీఠభూమికి దక్షిణ సరిహద్దుగా వింధ్య పర్వతాలు ఉన్నాయి.




### శీతోష్ణస్థితి

భారతదేశ శీతోష్ణస్థితిని ప్రధానంగా ఉష్ణమండల రుతుపవన శీతోష్ణస్థితిగా పేర్కొంటారు. దక్షిణాన గల తీరప్రాంతాల్లో తేమతో కూడిన మితమైన శీతోష్ణస్థితి లక్షణాలు ఉండటం వల్ల ఉష్ణమండల సముద్ర ప్రభావిత శీతోష్ణస్థితి అంటారు. ఉత్తరానికి వెళ్లేకొద్దీ దేశ అంతర్భాగంలో తీవ్ర వాతావరణ పరిస్థితులు ఉండటంతో ఆ ప్రాంత శీతోష్ణస్థితిని ఖండాంతర్గత శీతోష్ణస్థితి అంటారు. థార్న్‌త్వైట్ అనే శాస్త్రవేత్త జల సంతులన భావన ఆధారంగా భారతదేశాన్ని 6 శీతోష్ణ మండలాలుగా విభజించారు.

**అతి ఆర్ద్ర శీతోష్ణస్థితి:** అసోం, అరుణాచల్‌ప్రదేశ్, మేఘాలయ, త్రిపుర, మిజోరం, దక్షిణ గోవా ప్రాంతాలు, పశ్చిమ కనుమల ప్రాంతం ◆ **ఆర్ద్ర శీతోష్ణస్థితి:** సిక్కిం, నాగాలాండ్, మణిపూర్, తూర్పుతీర ప్రాంతాలు ◆ **తేమ ఉపఆర్ద్ర శీతోష్ణస్థితి:** పశ్చిమ్ బంగ, ఒడిశా, పశ్చిమ బిహార్, పశ్చిమ కనుమల తూర్పు ప్రాంతం ◆ **పొడి ఉపఆర్ద్ర శీతోష్ణస్థితి:** గంగా మైదానం, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, ఈశాన్య ఆంధ్రప్రదేశ్, ఉత్తర పంజాబ్, హరియాణా, తమిళనాడు ఈశాన్య ప్రాంతం, హిమాచల్‌ప్రదేశ్ ◆ **ఉపశుష్క శీతోష్ణస్థితి:** తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తూర్పు కర్ణాటక, తూర్పు మహారాష్ట్ర, ఈశాన్య గుజరాత్, ఈశాన్య రాజస్థాన్, పంజాబ్, హరియాణాలోని అనేక ప్రాంతాలు.

(భారతదేశ, ఆంధ్రప్రదేశ్ శీతోష్ణస్థితి, ఇతర భౌగోళికాంశాల మరిన్ని వివరాల కోసం https://t.ly/BYJmB లింకు లేదా www.eenadupratibha.net చూడవచ్చు.)

# Advantage of linked-list over array..?

## Panchayat Secretary (Digital Assistant)

### Data Structures

1. The Breadth First Search (BFS) algorithm has been implemented using the queue data structure. Which one of the following is a possible order of visiting the nodes in the graph below?




A) FAEBDC B) ABFDCE C) BACEDF D) DCEBAF

2. Major advantage of linked-list over array is
A) Insertion and Deletion requires less time
B) Flexibility in length
C) Better utilization of space because of dynamic memory allocation
D) All of the above

3. The infix expression A–(B+C)*(D/E) is equivalent to which of the following postfix expression:
A) ABC+–DE*/ B) ABC+DE/*–
C) ABC+*DE/– D) ABC+D/*E–

4. The following sequence of operations is performed on a stack. Push (20), Push (30), PoP, Push(10), PoP, PoP. The sequence of values PoPed out is
A) 10, 30, 20 B) 30, 10, 20
C) 20, 10, 30 D) 30, 30, 20

5. Create Binary Search Tree for the following keys 50, 90, 30, 15, 32, 31, 18, 48, 45
Perform root deletion and replace it with its inorder predecessor. After the operation performed, what is the root element?
A) 48 B) 30 C) 32 D) 45

**Answers :** 1-D; 2-D; 3-B; 4-B; 5-A.

### Computer Networks

1. Identify FTP command
A) POST B) PUT
C) REIN D) HEAD

2. Identify valid steps pertaining to Digital Signatures.
I. Uses public key crypto system
II. Uses the concept of message digest
III. Known as non repudiation protocol
A) I, II and III B) I and II
C) II and III D) I only

3. Which of the following statements are valid pertaining to OSPF?
I. Backbone router should be in area 0.
II. Designated routers are helpful in the preparation of routing table
III. Adjacent routers are helpful in the preparation of routing table.
IV. Routers can be overlapped with the nature of work.
A) I, II, III and IV B) II, III, and IV
C) I, II and III D) I, II and IV

4. Which of the following statements is correct in respect of TCP and UDP protocols?
A) TCP is connection-oriented, where as UDP is connectionless
B) TCP is connectionless, whereas UDP is connection-oriented
C) Both are connectionless.
D) Both are connection-oriented

5. Choose the best matching between List-I and List-II.

| List-I | List-II |
|---|---|
| P. Transport layer | 1. To implement routing mechanism |
| Q. Physical layer | 2. To create and to recognize frame boundaries |
| R. Data link layer | 3. To transmit raw bits over a communication channel |
| | 4. It is a true end-to-end layer from source to destination |

**Codes:**

| | P | Q | R |
|---|---|---|---|
| A) | 1 | 3 | 2 |
| B) | 4 | 3 | 2 |
| C) | 3 | 4 | 1 |
| D) | 1 | 3 | 4 |

**Answers :** 1-C; 2-A; 3-D; 4-A; 5-B.

- వై.వి. గోపాలకృష్ణమూర్తి